క్లుప్తంగా

అన్నీ తానై.. తండ్రికి వీడ్కోలు పలికి



జంగారెడ్డిగూడెంలో తండ్రికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమార్తె వీరపుష్పావతి

జంగారెడ్డిగూడెం: కంటే కూతుర్నే కనాలి అనే నానుడిని ఒక యువతి నిజం చేసింది. కుమారుడే కాదు, కూతుర్లు అన్నింటా ఉంటారని నిరూపించింది. కడసారి తండ్రి అంత్యక్రియలు చేయడానికి ఎవరూ సహకరించక పోవడంతో కన్నీటి వదనంతో అన్నీ తానై నిర్వహించింది. బంధువులు ఉన్నా తుది యాత్రకు ఒక్కరూ ముందుకు రాకపోవడంతో తండ్రికి ఘనంగా వీడ్కోలు పలికింది. శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. జంగారెడ్డిగూడెం పట్టణంలోని రామచంద్రపురంలో పండుగ వేళ విషాదం నెలకొంది. ఒకే ఇంట్లో ఒక రోజు వ్యవధిలో తండ్రి, కుమార్తె మృతి చెందారు. సోమవారం బెతా జయశ్రీ (22) అనారోగ్యం కారణంగా మృతి చెందింది. చిన్న కుమార్తె జయశ్రీ మృతి తట్టుకోలేక తండ్రి వెంకట్రావు (55) మానసిక వ్యథతో బుధవారం మృతి చెందారు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. వెంకట్రావుకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మగపిల్లలు లేకపోవడంతో వెంకట్రావు అంత్యక్రియలు నిర్వహించేందుకు రక్త సంబంధీకులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పెద్ద కుమార్తె వీర పుష్పావతి కన్నీటి పర్యంతమైంది. దీంతో అన్ని తానే తండ్రికి కడసారి, తీవ్రమైన దుఃఖంతో కన్నీటి వీడ్కోలు పలికింది. శ్మశానం వద్ద బోరున విలపిస్తూ, అంతిమ సంస్కారాలు నిర్వహించింది. జన్మనిచ్చిన తండ్రి రుణం తీర్చుకున్నట్లుగా పలువురు భావిస్తున్నారు.

శ్రీవారి నిత్యాన్నదానానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు గురువారం రూ.2,00,002 విరాళంగా అందజేశారు. అందులో భాగంగా హనుమాన్ జంక్షన్ సమీపంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన తుమాటి ధనరంగారావు, విజయలక్ష్మి దంపతులు రూ.1,00,002, నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన శింగుదాసు మంజుల రూ.1,00,000 ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ సూపరింటెండెంట్లు దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం విరాళం బాండ్లను అందజేశారు. అనంతరం దాత కుటుంబాలకు స్వామి వారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ



షేక్ ఈసుఫ్‌ను పరామర్శించిన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజయరాజు

లింగపాలెం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలైన వైఎస్సార్ సీపీ కార్యకర్త షేక్ ఈసుఫ్‌ను గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఈసూఫ్ కూలి పనికి వెళ్లి వస్తుండగా, రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కంభం విజయరాజు, మాజీ సర్పంచ్ ఉప్పలపాటి వరప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మట్టా సురేష్‌బాబు తదితరులు ఈసుఫ్‌ను పరామర్శించారు. మాజీ సర్పంచ్ ఉప్పలపాటి వరప్రసాద్ రూ. 5 వేలు ఈసుఫ్ కుటుంబానికి అందజేశారు.

వనితకు వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ



బాబూరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొయ్యలగూడెం: మాజీ హోంమంత్రి తానేటి వనితను వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం పరామర్శించారు. వనిత మామ అయిన తానేటి బాబూరావు ఇటీవల మరణించడంతో ఆమె స్వగృహంలో బాబూరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి తమిర్చి బ్రహ్మయ్య, ఏలేటి రాజు, ముప్పిడి బాబి, తమిర్చి కళ్యాణ్, మనెల్లి ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

జంగారెడ్డిగూడెం: మండలంలోని వేగవరం గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఏఎస్సై రాజేంద్ర తెలిపారు. వీరి నుంచి రూ.12,340, ఏడు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కొలువుదీరిన గణనాథులు

ఘనంగా వినాయక చవితి ఉత్సవాల ప్రారంభం

ద్వారకాతిరుమల: గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు ద్వారకాతిరుమలలోని పలు కూడళ్లలో గణనాధుని భారీ విగ్రహాలను నెలకొల్పారు. ముందుగా ద్వారకాతిరుమల శివారు లక్ష్మీపురం ఆలయం వద్ద గణేష్ విగ్రహాలకు ఉత్సవ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. క్షేత్ర పాలకుడైన శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో కొలువైన గణేషునికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ద్వారకాతిరుమల, తిమ్మాపురం, గొల్లగూడెం, తిరుమలంపాలెం, పంగిడిగూడెం, ఎం.నాగులపల్లి, గొడుగుపేట, ఐఎస్.రాఘవాపురం, నారాయణపురం, రామన్నగూడెం తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గుడి సెంటర్‌లో నెలకొల్పిన గణేషుడిని బుధవారం రాత్రి పంగిడిగూడెం వద్ద పోలవరం కుడి కాలువలో నిమజ్జనం చేశారు. గురువారం మధ్యాహ్నం స్థానిక తూర్పు వీదిలో లంబోదర కమిటీ సభ్యులు భారీ అన్నసమారాధనను నిర్వహించారు.

వినాయకునికి ఘనంగా నిత్య కైంకర్యాలు

జంగారెడ్డిగూడెం: పట్టణం, మండలంలో వినాయక చవితి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయా పందిళ్లల్లో వినాయకునికి నిత్య కైంకర్యాలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, చిన్న దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు సందర్శించి, గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ విభాగ కార్యదర్శి కుక్కల ధర్మరాజు, కౌన్సిలర్ అయినాల మూర్తి, వీరవల్లి సోమేశ్వరరావు, భాషా, రాజు, 11వ వార్డ్ కౌన్సిలర్ ఉగ్గం దుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు మండవల్లి విజయసారథి, మేడవరపు విద్యాసాగర్, కౌన్సిలర్ చిటికెల అచ్యుతరామయ్య నొడు అశోక్‌కుమార్, చింతకాయల అచ్చిరాజు, శివ తమ్మిశెట్టి సాయినాథ్, కమిటీ సభ్యులు రెడ్డి కుమార్, గొట్టాపు రామారావు, కొట్టాన అచ్యుతరావు, కల్లూరి చంటి, గుండ్రెడ్డి పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం: వినాయకుడిని దర్శించుకుంటున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు

గణనాథునికి పూజలు

లింగపాలెం: మండలంలో వినాయక చవితి పండుగ ఉత్సవాలను భక్తులు ఆనందోత్సవంతో నిర్వహించారు. చవితిని పురస్కరించుకుని బుధవారం నుంచి ప్రతి గ్రామంలో నెలకొల్పిన గణనాథుల విగ్రహాల వద్ద నిత్య పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ధర్మాజీగూడెం తూర్పు రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాధుడికి వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వరప్రసాద్, భవానీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు

కొయ్యలగూడెం: గణనాథుని చవితి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కొయ్యలగూడెం మెయిన్ సెంటర్‌లో ప్రధాన గణనాథునికి నూతనంగా ఆలయాన్ని పునర్నిర్మించగా ప్రారంభోత్సవంతో పాటు స్వామి వారికి నాలుగున్నర కేజీల వెండి (సుమారు ఆరు లక్షల రూపాయలు) కవచాన్ని తొమ్మిది కుటుంబాలకు చెందిన సంకు వంశీయులు, ఆడపడుచులు బహూకరించారు. కో-ఆపరేటివ్ బ్యాంకు సమీపంలో అతిపెద్ద గణనాథుని విగ్రహాన్ని నెలకొల్పారు. వైఎస్సార్ నగర్, కమ్యూనిస్టు నగర్‌తో పాటు కొయ్యలగూడెంలో పదిహేను చోట్ల గణనాథులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

విద్యుత్ అలంకరణల్లో గణనాథులు

పోలవరం రూరల్: పోలవరం మండలంలో వినాయక చవితి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పలు దేవాలయాలు, మండపాల్లో వినాయక ప్రతిమలను నెలకొల్పి పూజలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ అలంకరణతో నిర్వాహకులు రూపుదిద్దారు. స్థానిక ఏటిగట్టు సెంటర్‌లోని చైతన్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ వినాయకుని విగ్రహం నెలకొల్పి పూజలు చేపట్టారు. పలువురు భక్తులు వినాయకుడిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు.

గిరిజన ప్రాంతంలో ఘనంగా చవితి వేడుకలు



బుట్టాయగూడెం: దుద్దుకూరులో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: గిరిజన ప్రాంతంలో వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా విఘ్నేశ్వరుని ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పందిళ్లలో గణపతి దేవునికి ఘనంగా పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కొమ్ముగూడెం సమీపంలోని కుమ్మరిగట్టు వద్ద ఉన్న వినాయకుని గుడి వద్ద ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని దుద్దుకూరులో మాజీ ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు రామాలయం వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని ప్రతిమ వద్ద పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా రెడ్డిగణపవరం, దొరమామిడి, కేఆర్‌పురం, పులిరామన్నగూడెం, తదితర గ్రామాల్లో ఈ వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో వినాయకుని చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.



ద్వారకాతిరుమల: ఊరేగుతున్న గణేషుడు



జంగారెడ్డిగూడెం: వినాయకుడిని దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి దంపతులు



కొయ్యలగూడెం: గణనాథునికి వెండి కవచం బహూకరిస్తున్న దాతలు



పోలవరం రూరల్: ఏటిగట్టు సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం

పారదర్శక భూసేకరణకు కృషి

బుట్టాయగూడెం: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో చేస్తున్న భూసేకరణ పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తున్నామని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎంవీ రమణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూసేకరణపై వస్తున్న అభ్యంతరాలపై ఆమె వివరాలు సేకరించేందుకు వచ్చారు. అయితే ఈ కార్యక్రమానికి సమస్య పరిష్కరించే దిశగా తాను కృషి చేయాలని చూస్తున్నప్పటికీ ఇరు వర్గాలు హాజరవ్వడం లేదని చెప్పారు. భూసేకరణకు సంబంధించి అన్ని రికార్డులను పరిశీలించిన తరువాతే భూములను తీసుకుంటామని చెప్పారు. జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండల పరిధిలో సుమారు 5 వేల ఎకరాల భూమి నిర్వాసితులకు సేకరించనున్నట్లు చెప్పారు. అయితే ఇప్పటి వరకూ బుట్టాయగూడెం మండలంలో 200 ఎకరాలు మాత్రమే సేకరించామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ చలపతిరావు, ఎస్సై దుర్గా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

జంగారెడ్డిగూడెం: అధికారులు, పాలక వర్గం సమర్థవంతంగా పనిచేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తినలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, ఏవీ రమణమూర్తి, వలవల తాతాజీ, చిటికెల అచ్చిరాజు, పీపీఎస్ చంద్రరావు, నేట్రు సుబ్బలక్ష్మి, కె.రమాదేవిలు మాట్లాడుతూ పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. వైస్ చైర్మన్ కంచర్ల వాసవీరత్నం, టీపీవో చంద్రశేఖర్, ఆర్వి పాల్గొన్నారు.



పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు



బత్తిన లక్ష్మి

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి



బుట్టాయగూడెంలో ర్యాలీ చేస్తున్న వామపక్ష నాయకులు



చింతలపూడి: ప్రతిజ్ఞ చేస్తున్న వామపక్ష నాయకులు

జంగారెడ్డిగూడెం: విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ప్రముఖ న్యాయవాది యు.ఏసుబాబు పిలుపునిచ్చారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమ అమరవీరుల వర్ధంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ అధ్యక్షతన ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్, మాబూ సుభాని, ఏఐటీయూసీ నాయకులు కుంచే వసంతరావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు కె.రామలక్ష్మి, మల్లేటి వరలక్ష్మి, నాయకులు వంగా గోపి, సుంకర రాధాకృష్ణ, తాళ్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దంటూ ర్యాలీ

బుట్టాయగూడెం: మండల కేంద్రమైన బుట్టాయగూడెంలో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు వద్దు అంటూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల పీవైఎల్ నాయకులు తగరం బాబూరావు, ఏఐకేఎమ్ఎస్ నాయకులు కారం రాఘవ, సీఐటీయూ నాయకురాలు మొడియం నాగమణి, గిరిజన సంఘ నాయకులు తెల్లం రామకృష్ణ, పీడీఎస్‌యూ నాయకులు బన్నే వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ అమర వీరులకు ఘన నివాళి

కుక్కునూరు: ఆగష్టు 28, 2000వ సంవత్సరం బషీర్‌బాగ్ వద్ద విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శన చేస్తున్న సమయంలో ప్రభుత్వం వారిపై కర్కశంగా కాల్పులు జరిపించగా అమరులైన వీరులకు గురువారం వామపక్షాలు, వైఎస్సార్ సీపీ, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వామపక్ష నాయకుల కొన్నె లక్ష్మయ్య, వై నాగేంద్రరావు, కురాకుల బాబురావు,షేక్ వలీపాషా,వైఎస్సార్‌సీపీ నాయకులు రాయి సత్యనారాయణ, పగిళ్ల అల్లేష్, కాంగ్రెస్ నాయకులు గజ్జి రాజులు, వడ్డే రఘుబాబు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం

చింతలపూడి: విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో పోరాడాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినం సీపీఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ పి.పాండురంగారావు, ఆర్వీఎస్ సత్యనారాయణ, డి.సత్యనారాయణ, సీపీఐ నాయకులు తొర్లపాటి బాబు, కంచర్ల గురవయ్య, దొంతా కష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దు-పాత మీటర్లు ముద్దు

కొయ్యలగూడెం: స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్ల ముద్దు అంటూ వామపక్షాల పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో సీపీఐ, సీపీఎం వామపక్ష నాయకులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం మండల అధ్యక్షుడు శుక్ల బోయిన రాంబాబు, సీపీఐ మండల సహాయక కార్యదర్శి లక్క లక్ష్మణరావు, బొబ్బర చిట్టిబాబు, రామకృష్ణ, రామారావు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలి

వేలేరుపాడు: ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల భారాన్ని తక్షణమే తగ్గించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వేలేరుపాడులో అఖిలపక్ష నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ నాయకులు బాడిశ రాము, ఎండీ మునీర్, సిరికొండ రామారావు, కాంగ్రెస్ నాయకుడు కొల్లూరి సత్తిబాబు, యర్రమధు, కురిమెళ్ల వెంకటేశ్వరరావు, బుడిబుడి జానుబాబు, మచ్చ చంద్రబాబు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం: ఆందోళన చేస్తున్న సీపీఐ శ్రేణులు



వేలేరుపాడు: ఆందోళన చేస్తున్న అఖిలపక్ష నాయకులు